VISALAANDHRA Phone 5301

ఉదయం

Regd. No. H 203

విశాలాంధ్ర

700454

సంపుటి 18, సంచిక 3] విజయవాడ 1—4—1968 సోమవారం [4 పేజీలు 12 పై.

File Copy
Dept. of Information and Public Relations, Hyderabad

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచి 15 పైసలు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు. 51-00
6 నెలలకు	రు. 22-00	రు. 25-50
3 నెలలకు	రు. 11-25	రు. 12-75
నెలకు	రు. 3-75	రు. 4-25

సోవియట్ నౌకా దళాధికారి ఢిల్లీరాక

న్యూఢిల్లీ, మార్చి 31

సోవియట్ పసిఫిక్ నౌకాదళ వ్యవహారాధికారి అడ్మిరల్ ఎస్. ఎస్. అమెల్కో నేటి మధ్యాహ్నం చెన్నపట్టణం నుండి ఢిల్లీ వచ్చారు.

ఆయనకు పాలం విమానాశ్రయంలో సోవియట్ రాయబారి ఎస్. ఎమ్ పెరోవ్, భారత నౌకాధికారి తటస్థి స్వాగతం ఇచ్చారు.

అలహాబాద్ సమీపంలో మరో ఘోరమైన రైలు ప్రమాదం

గూడ్సు - ప్యాసింజరు బండ్లు ఢీకొని 18 మంది మృతి; 50 మందికి గాయాలు

సిగ్నల్స్‌కు వ్యతిరేకంగా బండిని పోనిచ్చిన గూడ్సు రైలు డ్రైవరు కూడా మృతి

అల్లాబాద్, మార్చి 31

అల్లాబాద్‌కు పాతికమైళ్ళదూరంలో భద్వారీ అనే స్టేషన్‌లో నిన్న రాత్రి 10-30 గంటలవేళ నిలిచివున్న ఒక ప్యాసింజర్ బండిని వెనుకనుంచివచ్చిన ఒక ఎలక్ట్రిక్ గూడ్సుబండి ఢీకొటిన ప్రమాదంలో 18 మంది ప్రయాణీకులు అక్కడికక్కడే మృతిచెందారు. ప్యాసింజర్ బండిలోని మూడుపెట్టెలు పూర్తిగా తునాతునకలై పోయాయి గాయపడిన 50 మందిలో 11 గురు పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

ఆగ్రా - అల్లాబాద్ ప్యాసింజెర్ బండి స్టేషన్‌లో నిలిచివుండగా, విద్యుత్ సాయంతో నడిచే ఒక గూడ్సు బండి వచ్చి దానిని ఢీకొట్టడంతో యీ ప్రమాదం జరిగింది రెండు ప్యాసింజరు పెట్టెలు పూర్తిగా నలిగి పోవడంతోటాటు గూడ్సు బండికి తల్కిందులై పడిపోయింది.

సిగ్నల్ నియమాలను పాటించకుండా గూడ్సురైలుబండిని నడిపిన డ్రైవరుకూడా ప్రమాదంలో మరణించాడు.

50 మంది గాయపడ్డారని ఇప్పటివరకు అందిన సమాచారం. గాయపడిన వారిలో 11 మంది పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

క్షణమైన బోగీలో ఇంకా కొన్ని కేకలు ఉన్నట్లు గాలింపు కార్యక్రమం సాగిస్తున్న దళాలు అనుమానపడుతున్నాయి.

మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి నష్ట పరిహారం చెల్లించేందుకు అధికారులు ఏర్పాటు గావించారు.

ప్రమాదవార్త అందగానే ఉత్తరరైల్వే జనరల్ మేనేజరున్నాడికారులతో ప్రమాదం సంభవించిన స్థలానికి చేరుకున్నారు.

గగారిన్ మృతికి సంతాపం

హైదరాబాద్, మార్చి 31

విమాన ప్రమాదంలో మరణించిన ప్రముఖ సోవియట్ యాత్రికుడు యూరీగగారిన్ మృతికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాదులో తన సంతాపాన్ని వ్యక్తం చేసింది.

ఈనెల 29వ తేదీన శ్రీహరి అధ్యక్షతన ఈ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశమైంది. కూలిపోయిన యాత్రికుడు ఆహార పొట్లాలకు విరాళా లిచ్చిన వైద్యోద్యోగులకు ఈసమావేశం కృతజ్ఞతలు తెలిపింది.

ఇంకా ఈ సమావేశం అనుమతులు పరిస్థితులను సమీక్షించింది.

రైరెక్టర్ల స్థాయిలో జరిగిన ఒప్పందాలను అమలులో పెట్టక కాలయాపన చేస్తున్న మానవిక బ్యాధుల అనుమతి సూచరించాలంటు వైద్యులు, కార్మిక వ్యతిరేక తర్కంను, నోటీసులు ఇవ్వకుండానే పోడాల తగింపు వస్తున్నట్లు తదితరతర్కంను ఈ సమావేశం తీవ్రంగా విమర్శించింది.

సూచరించాలంటూ ఈ దుష్టవిధానాలను నిరసించుకోవట్లుగానే అంటోళ్ళ వారు, ప్రత్యక్షకార్యాచరణకు దిగవలసి ఉంటుందని ఈ సమావేశం తెలియజేసింది.

అంతరిక్షంలో మనస్తత్వం
గగారిన్ గ్రంథం

న్యూఢిల్లీ మార్చి 31

దారుణమైన మృత్యువు బారినపడే దానికి రెండు రోజుల ముందే సోవియట్ అంతరిక్ష యాత్రికుడు యూరి గగారిన్ "అంతరిక్ష యానంలో మనస్తత్వం" అనే తన గ్రంథం పూర్తి చేసి ముగించారు.

అంతరిక్షయానం కోసం యివ్వబడే మానవిక శిక్షణ, అంతరిక్షంలో వందరించే ఉన్నపుడు కలిగే శారీరక అనుభవాలు, అలాంటి అసాధారణ స్థితిలో పనిచేయడానికి అవసరమైన మానవిక కృషి యిత్యాది విషయాల గురించి ఆయన యీ గ్రంథంలో ముచ్చటించాడు.

ఈ గ్రంథంలోని కొన్ని భాగాలను సోవియట్ ప్రభుత్వ వైద్యశాస్త్ర 'ఇజ్వెస్తియా' నేడు ప్రచురించింది

విజ్ఞానశాస్త్రం నేటికి సాధించిన అభివృద్ధి స్థితిలో, వ్యయంతాలతో యంత్రాలనుమానవునికి పోటీపెట్టడం తగదనీ మానవుని శక్తి సామర్థ్యాలను ఎంతకు హేతుబద్ధంగా పెంపొందించేందుకు కృషి చేయాలనీ గగారిన్ యీ గ్రంథంలో రాశారు.

యాదవ్‌పూర్ రైల్వే సేషన్ పై ప్రయాణీకుల దాడి

కలకత్తా, మార్చి 27

ఇక్కడికి సమీపంలోనున్న యాదవ్‌పూర్ రైల్వేస్టేషన్‌పై దాదాపు 200 మంది రైల్వే ప్రయాణీకులు నేడు దాడిచేసి రైల్వే ఆస్తులకు నష్టం కలిగించినట్లు తెలియవచ్చింది

పెద్దా మంది డైమండ్ హార్బరుకు వెళ్ళే రైలుబండిని యాదవ్‌పూర్ స్టేషన్‌లో ఆపాలని డిమాండ్ చేసిన సందర్భంలో జరిగిన వాగ్వివాదం ఈ ఘటనకు దారి తీసింది.

పెద్దా - లక్ష్మీకాంతపూర్ మధ్యగారియా స్టేషనుల్లో రైల్వే లైనుపై బైటాయించి జరిగినందువల్ల మూడు గంటలసేపు రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ఢిల్లీలో ట్రేడ్‌యూనియన్ల సదస్సు
కార్మికుల ప్రాథమిక హక్కుల రక్షణకై ఏప్రిల్ 5న

న్యూఢిల్లీ, మార్చి 29

కార్మికుల ప్రాథమిక ప్రజాస్వామిక హక్కుల హరణకై ప్రభుత్వం తలపెట్టిన ప్రయత్నాల్ని ఎదుర్కొని హక్కుల్ని నిలబెట్టుకునేందుకు తగిన స్థితిలో ఏప్రిల్ 5వ తేదీన ట్రేడ్‌యూనియన్ సదస్సుజరుగుతుంది

ఆ సదస్సులో అందుకై ఎటి కర్తవ్యాలు తీసుకోవాల్సిందీ చర్చించడమవుతుంది

కార్మికుల ప్రాథమిక హక్కుల రక్షణ కమిటీ కన్వీనర్ శ్రీ హెచ్. ఎల్. వర్మాణి ఒక ప్రకటనచేస్తూ "తీవ్ర ఆర్థిక సంకోచం ఉండి దేశాన్ని రక్షించడంలో ఘోర వైఫల్యం పొందిన ప్రభుత్వం ట్రేడ్‌యూనియన్ ఉద్యమంపై మరిన్ని విషపోట్లు, నిర్బంధాల్ని విధించడంద్వారా దాన్ని ఉధృతం గావిస్తోందని తెలిపారు

కార్మికులపై సామాజిక అసమానతల్ని ఇటీవల పేర్కొనిన 36 ఎ.డి. పెక్షన్‌ను ఈ దాడులు ప్రత్యక్ష సాక్ష్యం. ట్రేడ్‌యూనియన్ ఉద్యమం ఈ సవాలును ఎదుర్కొనాల్సినవసరం ఏర్పడింది. అందుకుగాను యూనియన్ లను చెందినకార్యాలు ఒక్కటిగా నిలిచి తమనాయకత్వాన్ని ఎదుర్కొనాలి. అవిలయిన ఆ ప్రక్రియలో పేర్కొన్నారు.

ఎవరు "ఏప్రిల్ ఫూల్స్"?



—(కార్టూన్ పిల్లి కొణ్ణంగారి)

మంచినీటికి నోచుకోని 50 శాతం గ్రామీణ ప్రజ

న్యూఢిల్లీ, మార్చి 31

మనదేశంలో పట్టణాలలో నివసించే 40 శాతం జనాభాకు కనీసరదిన మంచినీరు లభ్యమవటంలేదని అధికార రిపోర్టులు వెల్లడించాయి.

గ్రామీణ ప్రాంతాలలో 50 శాతం ప్రజ ఈ మంచినీటికి నోచుకోలేదు.

నీటి కరువు ప్రాంతాలలోని 97 శాతం జనాభాకు మంచినీటి సౌకర్యం లేదు.

పట్టణాలలో కనీస అవసరాలకు సరిపోయే మంచినీటి సరఫరాకు రు 10 0 కోటు ఖర్చు అవుతుందని అంచనా. గ్రామీణ ప్రాంతాలలో అందరికీ మంచినీరు లభించేందుకు రు 782 కోట్లు అవసరమౌతాయి

ఆర్థిక లోటు కారణంగా ఆరోగ్య మంత్రిత్వశాఖ ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలనే ఆలోచనలో లేదు. నాలుగవ ప్రణాళికలో ఈపథకాన్ని చేపట్టే సూచనలున్నాయని మాత్రం తెలియవచ్చింది. దీర్ఘకాలికంగా ఈ సమస్యను పరిష్కరించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది

పి. యస్. పి. నుండి 5 గురు శాసన సభ్యుల బహిష్కరణ
మధ్యప్రదేశ్‌లో

న్యూఢిల్లీ, మార్చి 31

మధ్య ప్రదేశ్ శాసన సభలోని 5 గురు పి. యస్. పి. సభ్యులను/ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వంనుండి రద్దుచేశారు.

సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా ఓటుచేయవలసిందిగా పార్టీ యిచ్చిన ఆదేశాన్ని వుల్లంఘించి నందుకు పార్టీ నిబంధనావళి అత్యవసర నిబంధనల క్రింద వీరిని బహిష్కరించారు.

1971 నాటికి బొకారో ఉక్కు ఫ్యాక్టరీ ప్రథమదశపూర్తి
ఏప్రిల్ 6 న ప్రధానిచే లాంచన పూర్వకంగా ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 31

బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణానికి ఏప్రిల్ 6 న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి లాంచన పూర్వకంగా ప్రారంభోత్సవం చేస్తారు

ఈ కర్మాగారం మొదటిదశ మొత్తం 1971 సంవత్సరం చివరకు పూర్తవుతుంది. మొత్తం వ్యయం 670 కోటు అవుతుంది

సోవియట్ సాయంతో నిర్మింపబడుతున్న ఈ కర్మాగారం ప్రాథమికంగా 17 లక్షల టన్నుల ఉక్కుదిమ్మలను ఉత్పత్తిచేస్తుంది. వీటినుండి పేటు రేకులు, 14 లక్షల టన్నుల తీగచువ్వలలాంటివేరైన ఉక్కుఉత్పత్తులు తయారు చేస్తారు.

ఇంతవరకూ బొకారో ప్రాజెక్టుకు 90 కోట్ల రూపాయల ఖర్చుచేశారు వచ్చే ఆదనాన్నాకరం మొదటిదైన 1970 సెప్టెంబరు నాటికి పని ప్రారంభిస్తుంది

సాలార్ జంగ్ మ్యూజియం రెండు నెలల పాటు మూత
కొత్త భవనంలోకి తరలిస్తున్న సందర్భంగా

హైదరాబాద్, మార్చి 31

రేపటినుండి రెండు మాసాలపాటు సాలార్ జంగ్ మ్యూజియం మూసివేయబడుతుందని మ్యూజియం డైరెక్టర్ శ్రీ ఎ. వి. కృష్ణస్వామి నేడు యిక్కడ చెప్పారు.

మూసివేతగల్లుపై విడుదలైన సూచనపత్రం లోనికి యీ మ్యూజియమును తరలిస్తున్నారు. జూన్ 1 న దానికి ప్రధాని ఇందిరా గాంధి ప్రారంభోత్సవం చేస్తారు.

కేంద్రపర్యాటకశాఖ వ్యవహారాల వైస్ మంత్రి శ్రీ గుజాల్ యీరోజు యీతరలింపును సందర్శించారు.

వనస్పతి ధర తగ్గింపు

న్యూఢిల్లీ, మార్చి 31

రేపటినుండి వనస్పతి ధర కిలోగ్రాముకు 19 పైసలు తగ్గిస్తూ కేంద్రప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఉత్తర దక్షిణ తూర్పు మండలాలలో కిలోగ్రాముకు 19 పైసలు, పశ్చిమ మండలంలో 17 పైసలు తగ్గిందాడు.

1969 నాటికి భూ ఉపగ్రహ కేంద్రం పూర్తి
హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి శ్రీ గుజాల్ వెల్లడి

హైదరాబాద్ మార్చి 31

1969 నాటికి భూ సమీపంలో అంతరిక్షంలో నిర్మింపబడుతున్న భూ ఉపగ్రహ కేంద్రం పూర్తి అవటంతో దూరప్రదేశాలలోని వార్తా ప్రసారాలలో పెద్ద అభివృద్ధి కలిగి అవుతుందని కమ్యూనికేషన్ల స్టేట్ మంత్రి గుజాల్ నేడిక్కడ వర్తకాన్నోట్లలో ప్రకటిస్తూ చెప్పారు

పై కేంద్రం నిర్మింపడానికి 5 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అయన అన్నారు

ఈ కేంద్రం విశ్వసనీయమైన సమీప మైన అంతర్జాతీయ వార్తా ప్రసార కేంద్రంగా వుండగలదని అన్నారు ఈ కేంద్రాన్ని పూర్తిగా భారతదేశానికి అప్పగించుకున్నారని ఇది పెరిగినకొద్దీ అంతర్జాతీయ కార్యక్రమాలు ప్రసారం చేయగలదని తెలియజేశారు

విదేశాలలో వున్న మంత్రి నేడిక్కడ 'రెక్రేషన్' కోసం వుంటాయని అన్నారు చేయగా దాని తరువాతగా చేయవలసి వుంటుందని అన్నారు.

అదనపుశిస్తు అక్రమ వసూళ్లను సర్వత్రా ప్రతిఘటించండి
ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ తీర్మానం
ఈ సమస్యపై తాలూకా, జిల్లా మహాసభలు జరపాలని విజ్ఞప్తి

హైదరాబాద్ మార్చి 30

శిస్తు హెచ్చింపు దటాన్ని అమలు జరపడంలో అధికారులు అనేక అక్రమ విధానాలను అవలంబించుతున్నారనీ, ఈసమస్యపై తాలూకా జిలా మహాసభలు జరిపి రైతాంగాన్ని విస్తృతంగా సమీకరించాలనీ, అదనపుశిస్తు అక్రమ వసూళ్లను ప్రతిఘటించాలనీ ఈ నెల మూడవ వారంలో యిక్కడ జరిగిన రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

తీర్మానం ఈ విధంగా ఉంది:

శిస్తు హెచ్చింపు దట్టాన్ని అమలుజరిపే సందర్భంలో అధికారులు తలమోనూ విధంధర్మాలూ, వ్యవస్థగా నిర్దేశించిన పోలీసులను ఉలంఘిస్తున్నారని 1 వ నంబరు నోటీసు యివ్వకనే సెక్షన్‌లూ అంతటా శిస్తులు వసూలు చేశారని తెలిసింది.

అలాగే 1 వ నంబరు నోటీసు యిచ్చిన అర్థంతరం తెలుపుకోడాని కివ్వబడిన 30 రోజుల వ్యవధిలోనే వసూళ్ళు జరిపిస్తున్నారని, అక్షేపణలపై విచారణ తతంగం సాగించి అప్పీలుకు వ్యవధి యివక ఇవకే రోజులుంచి వసూళ్ళు చేస్తున్నారని రిపోర్టులు వస్తున్నాయి.

వ్రత్త భూమిశిస్తు స్థానే గిట్టుబాటుగాని కమతాలను మినహాయించి, అన్నికమతాలపై వృద్ధి క్రమముగతంగా పన్ను విధించాలనే ప్రణాళికాయాన్ని రాష్ట్రం చేయకుండా నిరంకుశంగా భూమి శిస్తును దాదాపుగా పెంచడమేగాక, నిబంధనలను ఉల్లంఘించి శిస్తులు వసూలు చేయడం దట్టంలో పేర్కొన్న 10 రూపాయలకంటే మిట్టి శిస్తు మినహాయింపును తొలగించి ఎట్టాలలోని వారికికూడా వర్తింప చేయుకుంటూ, దానిని నామమాత్రం చేయడము జరుగుతోంది అలాగే తక్కువకాలం నీటి సదుపాయంలేని భూములకు దట్టంలో పేర్కొన్నవిధంగా హెచ్చురేటు వసూలుచేయడం మినహాయిస్తామని చేసినవాగ్దానం ఇంతవరకు అమలుకోకపోగా ఏవోవిధంగా పన్నురాబట్టు కోవడమే తమ కర్తవ్యమని ప్రభుత్వం భావించడం ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని ప్రభుత్వం ఇప్పుడు మునాగసమీపించడం అవసరమని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుకార్యవర్గం తీవ్రమైన హెచ్చరిక చేస్తోంది

ఆంధ్రప్రదేశ్ రైతులందరు విస్తృత సమావేశం తీర్మానించిన విధంగా రైతు కార్యకర్తలు గ్రామీణప్రాంతాలలోని సమస్యలు వెంటనే యీ సమస్యపై కేంద్రీకరించి పని చేయాలనీ, అక్రమ వసూళ్లను ప్రజలందరి కాడుల జరుగకుండా ప్రతిఘటించాలని కార్యవర్గం తీర్మానిస్తోంది

పార్టీ నుండ వసూళ్ళ ఉద్యమానికి ఈ శిస్తు సమస్యపై అంటోళ్ళ కు ఏ మాత్రం సైపుడ్యం లేదనీ, ప్రతి కమిటీ కార్యకర్త ఈ రెండు విషయాలను సమస్యను సమర్థించుకుంటూ పనిచేయాలనీ, పార్టీ తరపున తగిన సహకారంకొరకు శిస్తుల సమస్యప్రధానంగా ఉండాలని కూడా కార్యవర్గం పార్టీ సభ్యులందరికీ ఆదేశిస్తున్నది.

అదనపుశిస్తు సమస్యపై తాలూకా జిల్లా మహాసభలు జరిపి రైతాంగాన్ని విస్తృతంగా సమీకరించాలని కూడా ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం తీర్మానిస్తోంది. ఈ సమస్యపై కలిసివచ్చే పార్టీలు, వ్యక్తులతో విశాలమైన ఉద్యమంగా దీనిని నిర్వహించాలని కూడా కార్యవర్గం పార్టీ సభ్యులకు, సానుభూతి పరులకు విజ్ఞప్తి చేస్తోంది"

హైద్రాబాద్‌లో 17 అంతస్తుల భవనం
త్వరలో తంతిశాఖచే నిర్మాణం

హైదరాబాద్, మార్చి 31

హైదరాబాదులో తొలిసారిగా 17 అంతస్తుల భవనాన్ని టెలిఫోన్ గాలి త్వరలో నిర్మించబోతున్నది ఇందులో మైక్రోవేవ్ పాడరాడు, టంగ్ ఎక్స్ఛేంజ్ యంత్రాలు ఉపయోగిస్తారు,

సైదాబాదులోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయంవద్ద దీనినిర్మాణం జరుగుతుంది

మంచినీటికి నోచుకోని 50 శాతం గ్రామీణ ప్రజ

న్యూఢిల్లీ, మార్చి 31

మనదేశంలో పట్టణాలలో నివసించే 40 శాతం జనాభాకు కనీసరదిన మంచినీరు లభ్యమవటంలేదని అధికార రిపోర్టులు వెల్లడించాయి.

గ్రామీణ ప్రాంతాలలో 50 శాతం ప్రజ ఈ మంచినీటికి నోచుకోలేదు.

నీటి కరువు ప్రాంతాలలోని 97 శాతం జనాభాకు మంచినీటి సౌకర్యం లేదు.

పట్టణాలలో కనీస అవసరాలకు సరిపోయే మంచినీటి సరఫరాకు రు 10 0 కోటు ఖర్చు అవుతుందని అంచనా. గ్రామీణ ప్రాంతాలలో అందరికీ మంచినీరు లభించేందుకు రు 782 కోట్లు అవసరమౌతాయి

ఆర్థిక లోటు కారణంగా ఆరోగ్య మంత్రిత్వశాఖ ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలనే ఆలోచనలో లేదు. నాలుగవ ప్రణాళికలో ఈపథకాన్ని చేపట్టే సూచనలున్నాయని మాత్రం తెలియవచ్చింది. దీర్ఘకాలికంగా ఈ సమస్యను పరిష్కరించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది

అజంజాహి మిల్స్

లాకౌట్ జాతీయ వ్యతిరేక చర్య
ఏ.పి.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి నిరసన

హైదరాబాద్, మార్చి 30

అధికారులు అజంజాహిమిల్లును మూసివేయడం, జాతీయ వ్యతిరేక, కుటవ్యతిరేక, కార్మిక వ్యతిరేక, నిరంకుశ చర్యఅని, ఈ చర్యవల్ల 5 వేల కుటుంబాల జీవనోపాధికి దెబ్బ తగిలిందని, రాజకీయ విభేదాలతో నిమిత్తంలేకుండా అన్ని తరగతుల ప్రజలూ, ట్రేడ్‌యూనియన్ సంఘాలూ ఈ అక్రమ లాకౌట్‌ను వెంటనే ఎత్తివేయాలని ఎలుగెత్తి చాటాలని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డి నేడొక పత్రికా ప్రకటనలో తెలియపర్చారు

వరంగల్‌లోని అజంజాహిమిల్స్‌ను అధికారులు లాకౌట్ చేయడం జాతీయ వ్యతిరేక, కార్మికవ్యతిరేక చర్య అని, ఈ దుష్ట వ్యతిరేక లాకౌట్ వల్ల 5 వేలమంది కార్మికులు ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి నేడొక ఒక పత్రికా ప్రకటనలో అధికారుల తప్పులను గర్హించారు.

ఈ లాకౌట్ జాతీయ ఆర్థిక వ్యవస్థపై, పట్టణఆర్థికవ్యవస్థపై, కార్మికుల జీవితాలపై, ప్రజాస్వామ్య రంగంలోని విరంకుశాధికారుల వైఖరి ఏమిటో తెలియచెప్పుకూడా వుందనీ, ఈ లాకౌట్‌వల్ల 5 వేల కార్మిక కుటుంబాల జీవిత పరిస్థితులకేగాక, పట్టణ ప్రజల జీవిత పరిస్థితులకుకూడా ముప్పు వాటిల్లిందని శ్రీ సత్యనారాయణరెడ్డి తెలియచేస్తారు.

ఈ సందర్భంలో కార్మికుల సమస్యలపై కార్మికశాఖ వైఖరినీ, కార్మికులపై పోలీస్ జులుం అమలుకూడ్చు దౌర్జన్యాన్ని ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఖండిస్తూ వుందని శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటించారు.

నిన్న ఒక్కరోజునే 40 మంది కార్మికులను, వారినాయకులైన శ్రీ రాజ్ నారాయణను

(మిగతా 3 వ పేజీ)

దక్షిణ వియత్నాంలో సార్వత్రిక సైన్య సమీకరణ
వియత్నాంగ్ విజృంభణకు అధ్యక్షుని బెంబేలు

సైగాన్, మార్చి 31

వియత్నాంగ్ దళాలు యింకా దాడులను కొనసాగిస్తేనే దక్షిణ వియత్నాం సార్వత్రిక సైన్య సమీకరణ చేస్తుందని దక్షిణ వియత్నాం అధ్యక్షుడు గుయెన్ వాన్ థియో నేడిక్కడ అన్నాడు

సైగాన్ బొటానికల్ గార్డెన్స్‌లో విద్యార్థులు విద్యార్థినులు విద్యార్థుల వద్దకు ప్రసంగిస్తూ 17 నుండి 45 సంవత్సరాల వయస్సుగల వారు మహిళలు కూడా సైన్యంలో చేర్చుకోవలసిరావచ్చని అయన అన్నారు. తమ ప్రభుత్వం ప్రకటించిన 135000 మందికి అదనంగా ఈ సార్వత్రిక సైన్య సమీకరణ జరుగుతుందని అదనంగా సమకూరించేదాన్ని యీ సంవత్సర సాయుధ దళాలకు తోడుండవలసిరావని తెలియచున్నది.

సార్వత్రిక సైన్య సమీకరణ సాయుధ సైనికుల మొత్తం 10 లక్షలమంది అవుతారని తెలియచున్నది.

వచ్చే జూలై నుండి యీ సార్వత్రిక సైన్య సమీకరణ జరుగుతుంది

ఈ సంవత్సరంలో వియత్నాంగ్ పూర్తిగా విజయం సాధించడం అయినా జరగాలి లేక ఓడిపోవడం అయినా జరగాలి అని అయన అన్నారు

అస్సాంలో పోలీసు లాఠీఛార్జి
అనేకమందికి గాయాలు 150 మంది అరెస్టు

షిల్లాంగ్, మార్చి 31

ఎగువ అస్సాం తీన్‌సుకియా పట్టణంలో ఈరోజు మధ్యాహ్నం పోలీసులు జరిపిన లాఠీఛార్జిలో అనేకమంది గాయపడ్డారు. 40 మంది పోలీసులుగూడా గాయపడ్డారు. సమస్యలపై పరిష్కారంగా ఈ పారిశ్రామిక ప్రాంతంలో నిరవధికంగా సమ్మె కార్యక్రమం నిర్వహించారు.

ప్రజలు రాళ్ళు, పోలీసులపై కత్తులతో దాడిచేశారని పోలీసులు అభిప్రాయపడ్డారు. మొత్తం 150 మందిని అరెస్టుచేశారు.

విశాలాంధ్ర

1968, ఏప్రిల్ 1 సోమవారం

హోంమంత్రి చావన్ మొసలికన్నీరు

మత ఘర్షణల సందర్భంగా నమోదైన కేసులలో చట్ట ప్రకారం దోషులైన వారికి తీవ్రమైన శిక్షలు విధించడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రులను కోరుతూ హోంమంత్రి చావన్ జారీ చేసిన వార్తలు ఢిల్లీ వార్తలు తెలుపుతున్నాయి

రాంచీ, కలకత్తా, మీరట్ వగైరా చోట్ల ప్రతిపక్షాలు విజృంభించి, మైనారిటీ వర్గాల ప్రజలపై దౌర్జన్యకాండ జరిపించాయి, భారతదేశ గౌరవ ప్రతిష్ఠలకు తీరని అపచారం చేశాయి

ఆ దుష్టశక్తులను అరికట్టడానికి ముందుగా ఎలాంటి జాగ్రత్తలనూ ప్రభుత్వం తీసుకోలేదు ప్రారంభమైనప్పుడైనా తక్షణమే కదలి, మైనారిటీలకు రక్షణ కల్పించలేదు

"దొంగలుపడ్డ ఆరునెలలకు కుక్కలుమొరిగా"యన్న చందంగా హోంమంత్రి చావన్ యిప్పుడొక లేఖను రాష్ట్ర ముఖ్య మంత్రుల వ్రాస్తే ఫలితం శూన్యం.

కలకత్తా మతకలహాలకు కాంగ్రెసు - ఆర్. యస్ యస్. కుమ్మక్కే కారణమని రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్త వివరంగా ఉదహరించారు. ఘర్షణలకు కొంది రోజులముందే ఆర్. యస్ యస్. నాయకుడు కలకత్తా వెళ్లారనీ, బెంగాల్ కాంగ్రెసు నాయకులతో మంతనాలు జరిపారనీ శ్రీ భూపేష్ విరూపించారు. ఘర్షణల సమయంలో పోలీసు అధికారుల ప్రవర్తనను కూడ విరసించారు, ప్రధానమంత్రి ఇందిరాగాంధి కలకత్తా వెళ్లినప్పుడు ఐక్యసంఘటన నాయకులు ఘర్షణలకు కారణాలను వివరించుతూ మెమోరాండం అందజేశారనీ, ఐనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోలేదని శ్రీ భూపేష్‌గుప్త అధిక్షేపించారు.

పార్లమెంటు వేదికపైనుంచి బాధ్యతగల ప్రజానాయకుల నుండి వచ్చిన ఆరోపణలకు సరియైన సమాధానాలను హోంమంత్రి చెప్పలేకపోయారు. ఐక్యసంఘటన విజ్ఞప్తిని ప్రధాని రాష్ట్రగవర్నరులకు అందజేశారనీ, గవర్నరు కల్లోల ప్రాంతాలకు అదనంగా పోలీసు బలగాలను పంపారనీ సంతృప్తిని వెల్లడించారు.

కల్లోలం జరిగిపోయాక అదనపు పోలీసులను పంపడం, మత కలహాలను అరికట్టేవిధానంగా చెలామణి చేసేందుకు హోం మంత్రితావ్రతయపడుతున్నారు మత దురహంకారులు ప్లాను ప్రకారం ఘర్షణలను రెచ్చగొడుతుంటే ఉపేక్ష వహించడం సరికాదు. కొందరు కాంగ్రెసు నాయకమ్మన్యులకు మత దురహంకారులతోవున్న సాన్నిహిత్యం వల్లనే ఇలా జరుగుతున్నది.

లోగడ చరిత్రను ఈసందర్భంలో గుర్తుచేయడం అవసరమనుకుంటున్నాం. మతదురహంకార సంస్థ ఆర్ ఎస్.ఎస్. కూడా దేశభక్తి ప్రేరితమని అప్పటి హోం మంత్రి వల్లభాయ్ పటేలు ప్రకంసించిన కొందిరోజులకే గాంధీమహాత్ముని ఖూనీ జరిగిందన్న సత్యాన్ని భారత ప్రజాస్వామ్యవాదులు ఎన్నటికీ మరచిపోజాలరు. అందుచేతనే మత దురహంకారశక్తులను అరికట్టేందుకు ముందుగానే తగు చర్యలు అవసరం.

అమెరికా యుద్ధ విమాన రహస్యాలు

కాపాడుకునేందుకు అమెరికా తాపత్రయం

వాషింగ్టన్, మార్చి 30

ఇటీవల కూలిపోయిన అమెరికా ఎఫ్.111 జెట్ యుద్ధ విమానాలలో ఎన్నో అమెరికా యుద్ధ రహస్యాలున్నాయి కూలి పోయిన వాటిలోని శత్రువులకు చిక్కిపోయినట్లయితే వారికి అమెరికా యుద్ధ రహస్యాలు తెలిసిపోతాయనే భయం అమెరికా సైనిక వర్గాలు అందోళన పడుతున్నాయి.

అందుకని అకూలిపోయిన విమానభాగాలు శత్రువుల చేతుల్లో పడకుండా వాటిపై బాంబులు వేసి నాశనం చేసైనా సరే ఆ రహస్యాలను కాపాడుకోవాలని అమెరికా ప్రయత్నిస్తుందని అమెరికా సైనిక వర్గాలు నేడన్నాయి. ఇటీవల కూలిపోయినదని అనుమానింపబడుతున్న కోటాది దాదాపు జరిగిన అమెరికా జెట్ విమానం విషయమై ఎట్టి సమాచారం ఇవ్వటానికి అమెరికా సైనికాధికారులు తిరస్కరించారు. అయితే అవి కూల్చివేయబడి ఉండటానికి అస్కారం ఉందని మాత్రం వారు అంగీకరించారు

ఇటీవల ఒక ఎఫ్.111 యుద్ధ జెట్ విమానం ఉత్తర వియత్నాంపై కూల్చివేయబడింది. అందులో అడుగాతన ఎలక్ట్రానిక్ పరికరాలు ఎన్నో ఉన్నాయి.అవి అమెరికా యుద్ధ రహస్యాలను వెల్లడి చేస్తాయని అమెరికా సైనిక వర్గాలు భయపడుతున్నాయి.

ఈ జరిగిన విమానాన్ని అమెరికా గతశుక్రవారం మొదటిసారిగా ఉత్తర వియత్నాంపైకి థాయిలాండ్‌లోని కాహోతివిమాన స్థావరంనుండి పంపింది

బుధవారంనాడు రాత్రి దాదాపు ఇయిలేవన విమానం తిరిగి రాలేదు.

రెండవ ఎఫ్ 111 విమానం నిన్న అగ్నేయాసియాలో పగిలిపోయిందని నేడొక సైనిక ప్రతినిధి చెప్పాడు

అయితే ఈ విమానంలో సిబ్బంది ఇద్దరూ రక్షింపబడ్డారని ఆ ప్రతినిధి అన్నాడు, అయితే మొదటి విమానాన్ని పోగొట్టుకున్న అమెరికా ఆ రహస్యాలు తెలిసిపోతాయనే భయంతో ఈ విమానంలోని సిబ్బందిని రక్షించుకొని ఆ విమానం రహస్యాలు ఎవరు తెలియకుండా విమాన భాగాలను నాశనం గావించాలని దృఢంగా నిర్ణయించుకొంది. అయితే ఈ రెండవ విమానం అగ్నేయాసియాలోనే ఎక్కడో పడ్డట్టు మాత్రం అమెరికా ప్రకటించింది.

ఇజ్రాయిల్ కొత్తదాడిపై జోర్డాన్ మంత్రి ఖండన

అమ్మాన్, మార్చి 30

యుద్ధ విరమణరేఖను అతిక్రమించి జోర్డాన్ పరి భూములు గట్టును ఆక్రమించుకోడానికి ఇజ్రాయిల్ సైన్యాలు తలంపెట్టిన దుర్మార్గపు దర్యాప్తు జోర్డాన్ ప్రభుత్వ సమాచార శాఖ మంత్రి సాదా అబూఖేద్ నేడొక పత్రికా ప్రకటనలో ఖండించారు

జోర్డాన్ సైన్యాలు ఇజ్రాయిల్ సైన్యాలపై గట్టి దెబ్బ తీయడం వల్లనే ఇజ్రాయిల్ దుష్ట దాంతనేర నేరలేదని అబూఖేద్ తెలియన్నారు.

నెల్లూరులో మోటారు కార్మిక మహాసభ సన్నాహాలు

నెల్లూరు, మార్చి 31

ఏప్రిల్ నెల 6, 7 తేదీలలో ఇక్కడ జరుగనున్న ఆంధ్ర ప్రదేశ్ మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఐదవ మహాసభకు నెల్లూరుజిల్లా మోటారు లేబర్ యూనియన్ ఆధ్వర్యాన చురుకుగా సన్నాహాలు సాగుతున్నాయి

ఈ సందర్భంలో ఆహ్వాన సంఘాన్నొకదాన్ని ఏర్పాటు చేశారు. మహాసభకు మోటారు కార్మికులు ఉదారంగా విరాళాలిస్తున్నారు

ఆహ్వాన సంఘం మహాసభ ప్రతినిధులందరికీ ఉచితంగా భోజనవసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తోంది. ప్రతినిధులు, ఆహ్వానితులు రెండు రూపాయల చందా చెల్లించవలసి ఉంటుంది

కావున రాష్ట్రంలో మోటారు కార్మిక యూనియన్లన్నీ ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్‌కు అనుబంధ చందా తక్షణమే పంపాల్సి ఉంటుంది. దానితోపాటు తమ యూనియన్ నుండి మహాసభకు హాజరయ్యే ప్రతినిధుల సంఖ్యను గూడా ఆహ్వాన సంఘానికి తెలియజేయాల్సి ఉంటుంది.

ఈ సమస్యలో అన్ని జిల్లాలనుండి ఎక్కువ సంఖ్యలో మోటారు కార్మిక యూనియన్లు పాల్గొంటున్నాయి.

ట్రాన్స్‌పోర్టువర్కర్లు సమస్యల రవాణా, ప్రయాణీకులను చేరవేసే సందర్భంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సమస్యలో చర్చిస్తారు.

హిందూపూర్ మోటారు కార్మికులచే రు 25 విరాళం

నెల్లూరు మోటారు కార్మిక మహాసభ అప్పుల నిమిత్తం అనంతపురం జిల్లా హిందూపూర్ లారీవర్కర్స్ యూనియన్ రు. 25 విరాళాన్ని అందజేసింది

నజీరియా మోటారు కార్మికులచే రు. 1000 విరాళం

నెల్లూరు, మార్చి 30

వచ్చేనెల 7, 8 తేదీలలో ఇక్కడ జరుగనున్న ఆంధ్రప్రదేశ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభకు అప్పుల నిమిత్తం ఇక్కడి నజీరియా మోటారు సర్వీసు కార్మికులు ఒక వేయి రూపాయిలను విరాళంగా ఇచ్చేందుకు తీర్మానించారు.

వసన్నుకు హాజరయ్యే ప్రతినిధులందరికీ ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించేందుకు నెల్లూరుజిల్లా మోటారు లేబరు యూనియన్ తీర్మానించింది.

ఈ మహాసభ టౌన్ హాలులో జరుగుతుంది. వర్కర్సెంటు ఫండ్ ఆఫీసులో వసతులను ఏర్పాటు జరుగుతున్నాయి

శ్రీ అన్నాదురై దిష్టిబొమ్మ దహనం

చెంగల్పట్టువైద్యవిద్యార్థులచే

మద్రాసు, మార్చి 31

చెంగల్పట్టు వైద్యకళాశాల విద్యార్థులు ఈ నెల 28 వ తేదీన మద్రాసు వైద్య విద్యార్థుల హాస్టలుపై జరిగిన కార్మికులు జరిపిన దాడికి నిరసనగా నిన్న ఇక్కడ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై, మంత్రి శ్రీ కరుణానిధి దిష్టిబొమ్మలను, ఊరేగించి దహనం చేశారు

విద్యార్థి ప్రదర్శకులు ఊరేగింపుగా చెంగల్పట్టు వైద్యకళాశాల అనువత్రికి చేరుకున్నారు. కొందరు విద్యార్థులు అనువత్రికి నూనె రింపెండెంటు గదిలోని శ్రీ అన్నాదురై, శ్రీ కరుణానిధి చిత్రపటాలను తీసుకవెళ్ళి దిష్టి బొమ్మలతో పాటు దహనం గావించారు.

చెంగల్పట్టు కలెక్టరు, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు ప్రదర్శన స్థలానికి వచ్చారు

అస్సాంలో అల్లర్లు

టిన్‌సుకియాలో కర్ఫ్యూ ! 60 మంది అరెస్టు

షిల్లాంగ్, మార్చి 30

ఎగువ అస్సాంలో పారిశ్రామిక పట్టణమైన టిన్‌సుకియాలో నేటి సాయంత్రం 4 గంటలకు కర్ఫ్యూ విధించారు

తీవ్రంగా కల్లోలం ప్రజ్వరిల్లి, కొట్లాటలు చెలరేగిన పరిణామంగా కర్ఫ్యూ విధించారు.

కొట్లాటల్లో 14 మంది పోలీసులతోసహా 20 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇద్దరు పరిస్థితి ఆందోళనకరంగా వుందని చెప్పబడు తున్నది.

నేటిరాత్రి పొద్దుపోయిన తరువాత పరిస్థితి అదుపులో వుందని అధికారికంగా పేర్కొనబడింది. అయితే ఉద్రిక్తత సడలలేదు.

తిరిగి ప్రకటించబడేంత వరకు కర్ఫ్యూ అమలులో వుంటుంది.

పట్టణానికి సమీపంలోని డిబ్రుగఢ్‌నుండి అదనపు పోలీసు బలగాలు రప్పించబడ్డాయి పట్టణంలోను, పరిసరాల్లోను పోలీసు పహారా అధికం చేయబడింది.

ఈరోజు కల్లోలాల సందర్భంలో పోలీసులు 80 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.

భద్రతాసంఘ సమావేశం

బనాస, మార్చి 30

ఇజ్రాయిల్ జోర్డాన్‌ల మధ్య జరిగిన ప్రత్యేకించిన పోరాటాన్ని గురించి చర్చించేందుకు భద్రతాసంఘం నేడు సమావేశమయింది

జోర్డాన్ - ఇజ్రాయిల్‌ల మధ్య యుద్ధ విరమణ రేఖే వెంబడుండేటట్లు బనాస పరిశీలకులు తక్షణం సంధానిని బనాస లోని అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్ నేడు భద్రతాసంఘంలో ప్రతిపాదించాడు.

ప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి పర్యటన

ఏప్రిల్‌లో కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 30

అదనపు భూమిని నిరిపంపకు, అక్రమ వసూళ్ళకు నిరసనగా జరిగే ఆందోళన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. కృష్ణారావు వివిధ జిల్లాలలో యీ క్రింది విధంగా పర్యటించనున్నట్లు ప్రదేశ్ రైతుసంఘ కార్యాలయం నుండి పత్రికటించారు

ఏప్రిల్ 3 మెదక్ జిల్లా నర్సాపూర్‌లో తాలూకా కార్యకర్తల సమావేశం.

ఏప్రిల్ 6 సాయంత్రం ఆంధ్రప్రదేశ్ కవ రైతు మహాసభ ఆహ్వాన సంఘం ఏర్పాటుకోసం జరిగే సభ

ఏప్రిల్ 8, 10, 11 నెల్లూరుజిల్లా ఆత్మకూరు, కావలి నెల్లూరుల్లో రైతు సమస్యలు.

ఏప్రిల్ 14 15 16 ఏలూరుజిల్లా.

ఏప్రిల్ 18 19 తూర్పు గోదావరిజిల్లా.

గుడివాడరానున్న వి.వి. గిరి

విజయవాడ, మార్చి 30

గుడివాడ హోమియోపతి వైద్యకళాశాల, ఆస్పత్రి ప్రదర్శ ప్రారంభోత్సవంలో ఏప్రిల్ 7 న భారత ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పాల్గొనవలసిందిగా ఆహ్వానం చేస్తారు.

తిరుపతి దేవస్థాన సిబ్బంది దుర్భర పరిస్థితులు

ఎ.పి.టి.యు.సి. అధ్యక్షుని విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 31

తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బంది సమ్మె సందర్భంగా, అధికారుల దర్యలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తోళ్ళపల్లి ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు

"లక్షలు, కోట్ల రూపాయల యాత్రికులు మంది సంపాదించే తిరుమల వెంకటేశ్వర స్వామి, తన సేవ, యాత్రికుల సేవచేసే సిబ్బంది యెడల చాలా కఠినంగా - వుండున్నాడేమో అనిపిస్తుంది. అతటి సిబ్బంది పరిస్థితి మాత్రం పర్వాన దయ్యాను ప్రోగుచేయడం. నిల్వచేయడం, అప్పుపెట్టడం మొదలగు కార్యాలను నిర్వహించే పెద్దపెద్ద అధికారులు అక్రమాలు సంపాదించే అధికారుల దృష్టిలో యీ సేవకులంతా క్రిమి కీటకాదులతో సమానం, వారిపట్ల వీరు వర్తించే వారికి దయుకల్గదు.

అదేమి దుస్థితోగాని, అట్టి కఠిన హృదయాల్నే తనకు సన్నిహితులుగా చేసుకుంటున్నాడు వెంకటేశ్వరస్వామి.

ముఖ్యంగా హెల్తు ఇంజనీరింగ్‌శాఖలో పనిచేసేవారు నేని, తమిళ పరిస్థితులు చాలా దుర్భరంగావున్నాయి. న్యాయరీత్యా, తద్వారీత్యా వారికి కలుగచేయవలసిన పదుపాయాలుకూడా కలుగచేయక, వారికి రావలసిన వేతనాలను సక్రమంగా చెల్లించక, వారిని యజమానులు పెడుతున్నారు అని కాదుడు.

వారు తమ యూనియన్‌ద్వారా చిరకాలంగా పంపించినవి లేబర్ ఆఫీసరు ముందు తర్కులు జరిపిన విన్నపాలు కూడా ప్రయోజనం లేక, చివరకు సమ్మెకు దిగవలసి వచ్చింది.

ఈ సమ్మె దీర్ఘకాలంసాగి, యాత్రికులు ఇబ్బందిపడకుండా తిరుపతిప్రజానీకం, అనేక ప్రాంతాలనుండి తిరుపతికోసే యాత్రికుడు, దేవస్థానం అధికారులపై వత్తిడి తెచ్చి వారి కోర్కెలు నెరవేరేలాగున దూరపరచిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రదేశ్ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, యీ సమ్మె పత్యర పరిష్కారానికి పూనుకోవలసిందిగా కోరుతున్నాను.

రాష్ట్రంలో ఏ ప్రేడ్ యూనియన్సూ కూడా యీ కార్మికుల పోరాటాన్ని ఇంపరత పరచలేదని కోరుతున్నాను.

మరో అమెరికా యఫ్-111 జట్ కూల్చివేత

వైగాన్, మార్చి 30

అమెరికా కొత్త జట్ విమానం యఫ్. 111 స్వింగ్‌వింగ్ జట్ రెండోదిన్ని అగ్నేయాసియా కూలి పోయినట్లు నే డిక్కడ అమెరికా సైనిక ప్రతినిధి ప్రకటించాడు.

వియత్నాంపై జాన్‌సన్ ప్రసంగం

వైగాన్, మార్చి 30

వియత్నాం తదితర అమెరికావిదేశాలపై రేపు రాత్రి 9 గంటలకు, తాను ప్రసంగించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు ఒక ప్రకటన చేశాడు.

వియత్నాంపై 'ఆసుంది'కి వరకు తన ఉన్నత సహోద్యోగులతో తాను జరిపిన కమిషన్ పై వివేదికను తన ప్రసంగంలో ఆధారపరచి జాన్‌సన్ పత్రికా గోష్ఠిలో చెప్పాడు.

పశ్చిమాసియా సంక్షోభంపై అమెరికా కపటనాటకం

భద్రతా సంఘంలో సోవియట్ ప్రతినిధి విమర్శ : ఇజ్రాయిల్ సేనల ఉపసంహరణకు డిమాండ్

న్యూయార్క్, మార్చి 30

ఆక్రమిత అరబ్ భూభాగాలనుండి ఇజ్రాయిల్ సైన్యాలు వెదొలగాలని సమితిలోని అన్ని రాజ్యాలూ గట్టిగా కోరాలని ఈ విషయంలో ఇజ్రాయిల్ వ్యతిరేకంగా సమితి తీసుకునే చర్యలను సోవియట్ యూనియన్ పూర్తిగా బలపర్చుతుందని, ఈ విషయంపై అమెరికా ప్రభుత్వం నాటకమాడుతూందని భద్రతా సమితి సమావేశంలో నేడు సోవియట్ ప్రతినిధి జాకబ్ ఎ. మాలిక్ ఇజ్రాయిల్ పట్ల సోవియట్ వైఖరిని వ్యక్తపర్చారు.

ఆక్రమిత భూభాగాలనుండి ఇజ్రాయిల్ సైన్యాలు వెదొలగాలని, ఇజ్రాయిల్ సైన్యాలు ఇతరుమయ దుర్మార్గమును పూనుకోకుండా గత అదివారం భద్రతాసమితి సమావేశం ఇజ్రాయిల్‌ను హెచ్చరికచేయలేకపోయిందని భద్రతా సమితిలోని సోవియట్ ప్రతినిధి నేటి సమావేశంలో తెలియజేశారు

పశ్చిమాసియాలో తిరిగి తలెత్తిన ఉద్రిక్త పరిస్థితులవల్ల గత సంవత్సరంలో యుద్ధ పరిస్థితులు తిరిగి ఏర్పడ వచ్చునని అమెరికా ప్రతినిధి ఆర్థర్‌జే గోల్డ్‌బర్గ్ అన్నాడు.

ఇజ్రాయిల్, జోర్డాన్ దేశాల మధ్య కొత్తగా తలెత్తిన సంఘర్షణపై చర్చించడానికి భద్రతా సమితి నేడు సమావేశమయ్యింది

ఇజ్రాయిల్ జోర్డాన్ దేశాలమధ్య అంతర్జాతీయ తనిఖీ దళంలేని కారణంవల్ల తక్కువ ఏమి జరుగుతూందో నాకు సమాచారం అందలేదని బల్గేరియా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నాడు.

సత్యమానియాలో తిరిగి తలెత్తిన ఉద్రిక్త పరిస్థితులవల్ల గత సంవత్సరంలో యుద్ధ పరిస్థితులు తిరిగి ఏర్పడ వచ్చునని అమెరికా ప్రతినిధి ఆర్థర్‌జే గోల్డ్‌బర్గ్ అన్నాడు.

ఇజ్రాయిల్, జోర్డాన్ దేశాల మధ్య కొత్తగా తలెత్తిన సంఘర్షణపై చర్చించడానికి భద్రతా సమితి నేడు సమావేశమయ్యింది

ఇజ్రాయిల్ జోర్డాన్ దేశాలమధ్య అంతర్జాతీయ తనిఖీ దళంలేని కారణంవల్ల తక్కువ ఏమి జరుగుతూందో నాకు సమాచారం అందలేదని బల్గేరియా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నాడు.

సత్యమానియాలో తిరిగి తలెత్తిన ఉద్రిక్త పరిస్థితులవల్ల గత సంవత్సరంలో యుద్ధ పరిస్థితులు తిరిగి ఏర్పడ వచ్చునని అమెరికా ప్రతినిధి ఆర్థర్‌జే గోల్డ్‌బర్గ్ అన్నాడు.

ఇజ్రాయిల్, జోర్డాన్ దేశాల మధ్య కొత్తగా తలెత్తిన సంఘర్షణపై చర్చించడానికి భద్రతా సమితి నేడు సమావేశమయ్యింది

జోర్డాన్ ప్రతినిధి మాటాడుతూ ప్రపంచంలోని ఏ దేశం కూడా ఇజ్రాయిల్‌కు ఆయుధాలను సరఫరా చేయరాదని భద్రతా సంఘం ఒక తీర్మానం చేయాలని కోరాడు.

గున్నార్ జారింగ్ వైఫల్యం

అరబ్, ఇజ్రాయిల్ మధ్య శాంతి చర్చల ఏర్పాటులో

ఐ. రా. స, మార్చి 30

అరబ్, ఇజ్రాయిల్ దేశాలమధ్య శాంతి చర్చలు జరపించాలనే ప్రయత్నంలో ఐ. రా. స, దూత గున్నార్ జారింగ్ విఫలమైనట్లు జారింగ్ తన వివేదికలో పేర్కొన్నారు

ఈ వివరాలను గున్నార్ జారింగ్ తన వివేదిక అధారంగా భద్రతా సంఘానికి తెలియజేస్తూ ఉథాంట్ ఈజిప్టు, జోర్డాన్, ఇజ్రాయిల్ దేశాల దృక్పథంలో మౌలికంగా విభేదాలున్నాయని అన్నారు.

గున్నార్ జారింగ్‌ను విరియా ప్రభుత్వం లక్ష్యపెట్టలేదని ఆయన అన్నాడు.

ఆర్. టి. సి. యాజమాన్యం ఏకపక్ష నిర్ణయం

ముఖ్యమంత్రి వద్దకు మక్దుం ప్రభృతుల రాయబారం

హైదరాబాద్, మార్చి 30

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఎస్టాబ్లిషుమెంట్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మక్దుం మొహియుద్దీన్ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం నేడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని కార్మికుల కీలక సమస్యలు, డి. ఎ. కు సంబంధించిన విషయాలపైన చర్చించారు.

కార్మికులకు కడుపునిండా తిండికలిపే ఉచిత జీతాలు చెల్లించే మొత్తం గురించి కార్పొరేషన్ ఏకపక్షంగా నిర్ణయించింది. ఇది 1966 లో యూనియన్‌కు, కార్పొరేషన్‌కు జరిగిన ఒప్పందానికి విరుద్ధంగా వుందని శ్రీ మొహియుద్దీన్ ముఖ్యమంత్రికి తెలియచేశారు.

ఆర్. టి. సి కార్పొరేషన్ ప్రభుత్వ పరిశ్రమ కాబట్టి, కడుపునిండా నిమిత్తం లేకుండా కార్పొరేషన్ కార్మికులకు సుదీర్ఘంగా ఇచ్చేటి మొత్తం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఇచ్చే మొత్తాలకు సమానంగా ఉండాలని, కార్పొరేషన్ కార్మికులకు ఇచ్చేకడుపునిండా రాష్ట్ర ఉద్యోగులకు ఇచ్చే కడుపునిండా దేశస్థవగా నేడువుందని అన్నారు. ధరలను దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ కడుపునిండా ఇవ్వడం లేదని ఇది గతంలో కార్పొరేషన్ యూనియన్‌లో చేసుకొన్న ఒప్పందానికి విరుద్ధమని శ్రీ మొహియుద్దీన్ చెప్పారు.

కడుపునిండాపై కార్పొరేషన్ ప్రకటనను అంగీకరించడంవల్ల, న్యాయమైన జీతాల స్కేళ్ళ నిర్ణయంపై కార్పొరేషన్ యూనియన్‌తో ఒప్పందానికి వచ్చేటట్టు ముఖ్యమంత్రి ప్రయత్నించాలని కోరారు.

యూనియన్ ప్రతినిధులు తెలియపర్చిన విషయాలను పరిశీలిస్తానని, ఏప్రియల్ రెండవ వారంలో ఈ విషయాలపై చర్చించడానికి ఒక సమావేశం ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి తెలియపర్చారు.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీ మొహియుద్దీన్‌తో పాటు శ్రీ ఏ. యస్. అబ్రహాం, శ్రీ హరిహరరావు, (ఉపాధ్యక్షులు) శ్రీ ఆర్. ఏ. రంగారావు, (ప్రధాన కార్యదర్శి) మరికొంత మంది కార్యకర్తలు వున్నారు.

పంజాబ్ గవర్నర్ చర్యను సవాల్ చేస్తూ హైకోర్టులో రిట్

మాజీ ఆహారమంత్రి శ్రీ సత్యపాల్ డాంగ్ చే

చండీఘర్, మార్చి 30

పంజాబ్ బడ్జెట్‌ను ఆమోదించడం చట్టసమ్మతమైనది కాదని సవాల్ చేస్తూ మాజీ ఆహారమంత్రి శ్రీ సత్యపాల్ డాంగ్ (కమ్యూ) నేడు పంజాబ్, హర్యానా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేశారు.

ఈ పిటిషన్ వచ్చే వారంలో ప్రాథమిక విచారణకు రానున్నదని భావించబడుతున్నది.

శాసన సభను ప్రోరోగ్ చేస్తూనూ, తిరిగి సమావేశపరుస్తూను గవర్నర్ జారీచేసిన అర్డినెన్సును, అప్రోపియేషన్ బిలును ఆమోదించడాన్ని కొట్టుకుగల ఏ అధికారాన్నీ రాజ్యాంగంలోని 226 వ అధికరణ క్రింద ఈ పిటిషన్ దాఖలు చేయబడింది

రాష్ట్ర ప్రభుత్వ నిధులనుండి వివిధ కార్యకలాపాలకు ధనాన్ని తీసుకోవడాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరమించాలని ఒకవేళ ప్రతివాది అయిన ప్రభుత్వాన్ని ప్రధాన కార్యదర్శిద్వారా పిటిషన్‌దారు కోరారు.

ప్రతివాదులుగా పంజాబ్ ప్రభుత్వం తరపున ప్రధాన కార్యదర్శిని, ముఖ్యమంత్రిని, ఆర్థికమంత్రిని, గవర్నర్ కార్యదర్శిని రాష్ట్రశాసనసభ కార్యదర్శిని,డిప్యూటీ స్పీకర్ బలదేవ్‌సింగ్‌ను వాడ పేర్కొన్నారు.

లోక్ సభకు పి. సి. ఘోష్ పోటీ

కలకత్తా, మార్చి 30

కిష్ణగర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి లోక్‌సభకు జరుగనున్న ఉప ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిగా బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్‌ను నిలబెట్టాలని భారతీయ లోక్‌దళ్ కార్యవర్గం నిర్ణయించింది.

దళ్ కార్యవర్గ సమావేశం నేటి ఉదయం ఘోష్ అధ్యక్షతన జరిగింది. హుమాయూన్ కబీర్ కూడా హాజరయ్యారు.

ఘోష్ కాక శ్రీమతి బిలాసాల్ చౌదరి (కాం) శ్రీ శంకర్ శేఖర్ సన్యాల్ (బక్సా సంయుక్త)లపేర్లు ఇదివరకే వెల్లడయ్యాయి ఇక్కడ బక్సా సంయుక్త కాంగ్రెస్, లోక్‌దళ్ అభ్యర్థుల మధ్య ముక్కోణపు పోటీ తప్పని సరిగా జరుగనున్నది.

ముఖ్యమంత్రులకు చావన్ ఉత్తర్వు

మతకల్లోలాల కేసుల దర్యాప్తు విషయమై

న్యూఢిల్లీ, మార్చి 30

మతకల్లోలాల సందర్భంగా దాఖలయిన కేసులన్నింటిని సమర్థవంతంగా దర్యాప్తు జరపవలసిందిగాను, దుష్ట చేష్టలకు పాల్పడ్డవారు ఎవరైనా సరే వారిని కఠినంగా శిక్షించటానికి సాధ్యమైన సకల ప్రయత్నాలు చేయవలసిందిగానూ కోరుతూ కేంద్ర హోంమంత్రి చావన్ నేడు ముఖ్య మంత్రులకు ఆదేశాలు పంపారు.

క్లిష్టమైన కేసులను దర్యాప్తు జరపడంలో తమ సకల సహాయాన్ని ఇస్తామని చావన్ తెలియనట్లు తెలియవచ్చింది.

ప్రధానమైన కల్లోలాలు సంభవించినవుడల్లా న్యాయ స్థానాల్లో కేసులు పెండ్లమవుతున్నాయని సమర్థవంతమైన దర్యాప్తు కొరవడిన కారణంగా తీరని విద్రోహి అని తీర్పు చెప్పడం జరుగుతున్నదని ముఖ్యమంత్రులకు వ్రాసిన లేఖలో చావన్ పేర్కొన్నారు

న్యాయస్థానం దృష్టాన్తాను, విశాల దృక్పథం దృష్టాన్తాను, హత్యలు, దోపిడీలు గృహదహనాలలో నేరస్థులని తేలినవారుపట్ల సకారణం శిక్షించబడతారన్న విశ్వాసాన్ని అల్పసంఖ్యాక జాతులకు కలిగించాలని మంత్రి అభిప్రాయపడ్డారు.

అవిశ్వాస తీర్మానం ఓటు మధ్యప్రదేశ్ శాసనసభలో

భోపాల్, మార్చి 30

సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గంపై మధ్యప్రదేశ్ శాసనసభలో ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానం 163 125 ఓట్లతో ఓడిపోయింది కాంగ్రెస్ పార్టీ యీ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టగా. తిరుగుబాటు పి. యస్. పి. పక్షం బలపరిచింది.

డి. యం. కె. ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు కుట్ర

శాసనసభలో రాష్ట్రరవాణామంత్రి వెల్లడి

మద్రాసు, మార్చి 30

మద్రాసులో విద్యార్థులకు బస్సుకార్మికులకుమధ్య జరిగిన ఘర్షణలను ఉపయోగించుకొని డి యమ్ కె ప్రభుత్వాన్ని కూలద్రోయటానికై పెద్ద కుట్రపన్నారని రాష్ట్ర రవాణామంత్రి శ్రీ ఎం కరుణానిధి నేడు శాసనసభలో చెప్పారు.

తమిళనాడు ప్రభుత్వాన్ని కూలద్రోయాలని కొంతమంది కంటున్నకలను నివలంకాక తప్పదని తనకు పూర్తి విశ్వాసంకలదని ఆయన స్పష్టీకరించారు.

ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్రపన్నినట్లు పట్టిన విశ్వాసాలను త్రోసి వేయడానికి వీలులేదని ఆయన అన్నారు.

విద్యార్థుల్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలద్రోయవచ్చునని కొంతమంది భావించారని అని అంత సులువైనది కాదనీ, విద్యార్థులు వారి మోసానికి అంత సులువుగా లోబడ్డారని చెప్పారు.

మార్చి 26 వ రవాణా కార్మికుల సభలో తాను విద్యార్థులకు వ్యతిరేకంగా మాట్లాడినట్లు అభిప్రాయం కలిగేట్లు కొన్ని వ్యక్తులు తన ఉన్నతాన్ని తప్పుగా ప్రకటించారని కరుణానిధి చెప్పాడు

తాను రాజీనామా ఇస్తానని చెప్పలేదనీ, తమిళనాడు ప్రజలు కోరితే డి. యం. కె ప్రభుత్వమే ప్రభుత్వంనుండి దిగిపోవడానికి సిద్ధమేనని అన్నారు.

శ్రీ వి. కె కోదండరామన్ (మా) ప్రసేళ పెట్టిన వాయిదా తీర్మానంపై మంత్రి పై వివరణ ఇచ్చారు. మంత్రి ప్రకటన తర్వా

ఆక్రమిత భూభాగాల విముక్తికై పోరాటం

నాజర్ ప్రకటన: అయితే రాజకీయ పరిష్కారానికి సిద్ధమేనని ఉద్ఘాటన

కైరో, మార్చి 30

దురాక్రమణదారుల హస్తగతమైయున్న అరబ్ ప్రాంతాన్ని తిరిగి సాధించటమే ప్రధాన కర్తవ్యంగా సన్నద్ధం గావటానికి పథకం వేయాల్సి ఉన్నదని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ నే డన్నారు. ఆయన రేడియో ప్రసంగంచేస్తూ, అందుకు శత్రువుతో యుద్ధానికి సిద్ధంగా ఉండాలన్నారు ఈ విషయంపై రాజకీయ పరిష్కారానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు

నేటిత్రాతి ప్రసారం చేయబడ్డ రేడియో ప్రసంగంలో నాజర్ పైవిధంగా అన్నారు.

శత్రువుతో యుద్ధ మడనటి యుద్ధానికి సన్నద్ధంగా ఉండే విధంగా కార్యాచరణ పథకాన్ని రచించాలని ఆయన సలహా నిచ్చారు.

తక్షణాశయాలు దీర్ఘకాలిక ఆశయాల సాధనకై చేపట్టాల్సిన కర్తవ్యము గురించి ఆలోచనలు సంధించేవిగా ఉండాలన్నారు.

ఈ పథకం రెండు విషయాలకు సంబంధించినదని ఆయన తెలిపారు. మొదటి విషయంలో సైన్య, ఆర్థిక, రాజ శక్తులను, దురాక్రమణదార్ల హస్తగతంలో ఉన్న మన భూమికి విముక్తి ప్రసాదించే నిమిత్తం కేంద్రీకృతం గావించి శత్రువుపై విజయం సాధించటం. రెండవ విషయం ప్రజా సమూహాలను సమీకరించి వారి శక్తులనూ, శ్రమనూ వినియోగకరం గావించటం. ఈరెండు లక్ష్యంలో ఆ పథకం సాధించబడాలని నాజర్ అన్నారు.

దురాక్రమణదార్లను పూర్తిగా భారీ నష్టం చేయుటకు యుద్ధానికి సన్నద్ధంగావటమే అతి ముఖ్యమైన విషయం గా పరిగణించాలి అన్నారాయన.

ఈ విషయంలో రాజకీయ పరిష్కారాన్ని అంగీకరించటానికి ఐక్యఅరబ్ రిపబ్లిక్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని నాజర్ పునరుద్ఘాటించారు. "మేము రాజకీయ పరిష్కారాన్ని ఆమోదించేందుకు సిద్ధమని ఎన్నోసార్లు ప్రకటించాము. ఇప్పుడు కూడ ప్రకటిస్తున్నాము" అని నాసర్ అన్నారు.

కార్యాచరణ పథకం ఆశయాన్ని గూర్చి నాజర్ తెలియపర్చిన అనంతరం ఈ పథకం మే 2 న ప్రజాభిప్రాయ సేకరణకై పెట్టబడుతుందన్నారు.

ఈ పథకాన్ని మార్చి 30 పథకం అని ఆయన పిలిచారు.

ఈ పథకానికి జనవాక్య సేకరణలో ఆమోదం లభించినట్లయితే అరబ్ సోషలిస్టు యూనియన్ జాతీయ కాంగ్రెస్ ఎన్నికలను ఆజమాయిషీ గావించేందుకు ఒకకమిటీకాలమునియమింపగలనని నాజర్ చెప్పారు.

అలా ఎన్నికైన కాంగ్రెస్ జూలై 23 న సమావేశమై కేంద్ర కమిటీ ఎన్నుకొనగలదని నాజర్ చెప్పారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి ఏర్పాటుకై 9 దేశాల ప్రయత్నం

స్టాక్‌హోం, మార్చి 30

ఒక అంతర్జాతీయ ద్రవ్యనిధిని ఏర్పరచాలనే విషయమై స్టాక్‌హోంలో సమావేశమైన 9 కమ్యూనిస్టేతర ముఖ్య పారిశ్రామిక దేశ ఆర్థిక శాఖా మంత్రులు నేడు ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ విషయంలో ఫ్రాన్సు ఇతర దేశాలతో ఏకీభవించ లేకపోయింది.

ఈ ద్రవ్య నిధి బంగారం డాలర్ స్టెర్లింగ్, కరెన్సీల రూపంలో వుంటుంది

ఈ ప్రణాళికపై స్వీడన్ ఆర్థికశాఖా మంత్రి సైకేర్‌డ్రెమ్ మాట్లాడుతూ ప్రస్తుత అంతర్జాతీయద్రవ్యవ్యవహారాన్నిగూర్చి కొరతగా అర్థయినం చేయాలని తమ్మట్టలో ఈ ద్రవ్యనిధి నంబంధించిన సమావేశంలో ఫ్రాన్సు పాల్గొంటుందని చెప్పాడు.

తొమ్మిది దేశాలు తీసుకొన్న నిర్ణయం ఒక మంచి ముందడుగని ఇటలీ ఆర్థిక శాఖా మంత్రి అన్నాడు పశ్చిమ జర్మనీ ఆర్థిక శాఖా మంత్రి అమెరికా జనాధ్యక్షులు, ఇటాలియన్ మంత్రి వ్యక్తపరిచిన మాటలతో ఏకీభవించారు.

ఈ నిర్ణయంపై బ్రిటన్, ప్రతిపక్ష రాయ్ జెంకిన్స్ మాట్లాడుతూ అంతర్జాతీయ ద్రవ్య నిధి ఏర్పాటుకై ప్రస్తుతం తీసుకొన్న రూపం సమగ్రమైనది కాదన్నారు.

సైగాన్‌లో ఆహార ధాన్యాల కొరత

అమెరికా పార్లమెంటుకు అధికారుల నివేదన

వాషింగ్టన్, మార్చి 30

వరి వండే ప్రాంతాల నుండి వియత్నాం సరఫరాకు ఆహార ధాన్యాలు చేరకుండా వీత్కాంగ్ తీవ్రంగా అడ్డుకుంటున్నారని నేడు ఇక్కడ అమెరికన్ అధికారులు పార్లమెంటుకు తెలియజేశారు.

